తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, సెప్టెంబర్ 01, 2025 | సంపుటి-1 సంచిక-262 పేజీలు- 10
The Largest Readers Local Digital Daily

## జిల్లా సుభిక్షంగా ఉండాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ఆగష్టు 31 (సిరిన్యూస్) గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం అయన మాట్లాడుతూ ఆదిదేవుడు విఘ్నేశ్వరుడు జిల్లా ప్రజలందరిని సుఖ సంతోషాలు,శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నట్లు తెలిపారు.



# స్థానిక సమరానికి సై!

## సెప్టెంబర్ రెండో వారంలో నోటిఫికేషన్ ?

- ఈనెల 10లోగా ఓటర్ల తుది జాబితా సిద్ధం
- బీసీ రిజర్వేషన్లకు ప్రాధాన్యం
- మొదలైన రాజకీయ కసరత్తులు
- బీసీ నేతల్లో మొదలైన ఉత్కంఠ
- ఆశావహుల ఎదురుచూపులకు ఊరట
- ఉమ్మడి మెదక్ జిల్లాలో మొదలైన రాజకీయ సందడి

3

సిరి ఫోకస్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. ఏడాదిన్న నుంచి స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారు. ఇక ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల ప్రకారం ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు వేగవంతం చేసింది. నోటిఫికేషన్ వచ్చే సెప్టెంబర్ రెండో వారంలో విడుదలయ్యే అవకాశం ఉందని సమాచారం. ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించడం ప్రభుత్వ ప్రణాళికలో ఉంది. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల కోసం ఎన్నికలు, అనంతరం పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు బీసీ రిజర్వేషన్లపై ఆధారపడి కొత్త రాజకీయ సమీకరణాలకు వేదిక కానున్నాయి. గ్రామాల నుంచి జిల్లా వరకు బీసీల ఆశలు రిజర్వేషన్లపై బలంగా నిలబడడంతో, రాబోయే ఎన్నికలలో వారి పాత్ర ఎంత కీలకం అవుతుందో అన్నది స్పష్టమవనుంది. ఎన్నికల నోటిఫికేషన్‌తో పాటు గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల రిజర్వేషన్ జాబితా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నట్లు ప్రభుత్వం సంకేతాలు ఇవ్వడంతో, గ్రామాల్లో బీసీ వర్గాల మధ్య ఉత్కంఠ మరింత పెరిగింది.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

# ఓ వనిత మేలుకో!

- మహిళలలు, బాలికల భద్రతకై షీ టీమ్స్
- మౌనం వీడి – నిర్భయంగా ముందుకు రండి.. వేధింపుల నుండి బయటపడండి
- మెదక్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు

6





## పక్కాగా నిమజ్జన ఏర్పాట్లు

### సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

వినాయక నిమర్జనాలను పురస్కరించుకొని సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు వద్ద జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వినాయక శోభా యాత్ర, నిమర్జనాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను చేయాలని, నిమర్జనాలు చేసే చెరువుల వద్ద గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండాల చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించడం జరిగింది. ఈ విజిటింగ్ లో ఎస్పీ వెంబడి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, సబ్ ఎన్ స్పెక్టర్ కిరణ్, తదితరులు ఉన్నారు.

-సంగారెడ్డి ప్రతినిధి, (సిరి న్యూస్)

# యూరియా ఏదయా

- యూరియా వేయక ఎర్ర బడుతున్న పంటలు
- పంటలు సరిగ్గా పండకపోతే మా బతుకులు ఎలా
- యూరియా కోసం బారులు తీరిన రైతులు



2

# యూరియా ఏదయా





- యూరియా వేయక ఎర్ర బడుతున్న పంటలు
- పంటలు సరిగ్గా పండకపోతే మా బతుకులు ఎలా
- యూరియా కోసం బారులు తీరిన రైతులు

నార్సింగి, ఆగస్టు 31 (సిరి న్యూస్) : పట్టణ కేంద్రంలో ఆదివారం ఉదయం 4 గం నుంచి ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం తో పాటు మరో ఎరువుల దుకాణం వద్ద యూరియా కోసం రైతులు బారులు తీరారు. ఒక పక్క మగవారు లైన్ లో నిలబడితే, మరో పక్క ఆడవారు నిలుచున్నారు. పంటలు వేసి ఎరువులు వేయక మడులు ఎర్రబడుతున్నాయని, సరైన సమయం లో యూరియా వేయకపోతే పంట నష్టపోతామని రైతుల ఆవేదన చెందుతున్నారు. అన్ని పనులు వదులుకుని యూరియా కోసం లైన్లో నిలబడాల్సి వస్తుందని, ఆడ వారు సైతం ఇంటి పని వంట పని వదిలి పడిగాపులు పడాల్సిన దుస్థితి వచ్చిందని బాధను వ్యక్తం చేశారు. తమ జీవన ఆధారం వ్యవసాయమే అని, వేసిన పంట సరిగ్గా పండక పోతే తమ బతుకులు ఆగం అవుతాయని, ఏమి తిని బతకాలని ఆందోళన వ్యక్తం చేశారు. గంటల కొద్దీ నిలుచున్నా యూరియా సంచి దొరుకుతుంది అన్న నమ్మకం లేదని, అందరికీ సరిపడ ఎరువులను ఆలస్యం చేయకుండా సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. రెండు దుకాణాలలో వచ్చిన ఒక్కో లోడ్ యూరియా రైతులు అందరికీ సరిపోక గంటల కొద్దీ ఆశ తో నిలుచున్న కొంత మంది రైతులు వట్టి చేతులతో వెనుదిరిగారు.

## రైతు ప్రభుత్వం లో ఎరువుల కొరతనా? – బీఆర్ఎస్ నాయకులు

యూరియా కోసం ఆవేదనతో బారులు తీరిన రైతులతో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, మాజీ వైస్ ఎంపీటీసీ మల్లేష్ గౌడ్ లు మాట్లాడి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన నుంచి పది సంవత్సరాలు పాలించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ హయాంలో ఎన్నడూ యూరియా కొరత ఏర్పడ లేదని అన్నారు. కేసీఆర్ ముందు చూపు తో సమయాని కంటే ముందే ఎరువులను పంపిణీ చేసేవారని, ఎన్నడూ రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకున్న ఘనుడని కొనియాడారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ రైతుల కు కనీస అవసరమైన ఎరువులను సైతం సమయానికి అందివ్వలేక పోతుందని ఎద్దేవా చేసారు. కేసీఆర్ రైతులను రాజును చేస్తే రేవంత్ రెడ్డి రైతుల బతుకులు ఆగం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే అందరికీ సరిపడ ఎరువులను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రస్తుతానికి అవసరమైనంత యూరియా మాత్రమే తీసుకోండి మళ్ళీ వస్తుంది ఆందోళన వద్దు – ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్

ఎరువుల కొరత పై ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ ను వివరణ కోరగా మండలంలో ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు. మండలంలో మొత్తం 5747 ఎకరాలలో పంట సాగు జరుగుతుందని, పంట సమయం పూర్తి అయ్యే వరకు మండల రైతులకు 633 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం అవుతుందని అన్నారు. ఆదివారం వరకు మండలానికి 381 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగిందని, మరో 252 మె. ట యూరియా అవసరం అవుతుందని అన్నారు. అవసరమైన సెప్టెంబర్ నెల కోటా యూరియా కూడా నిరంతరాయంగా పంపిణీ జరుగుతుందని, రైతులు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. యూరియా వాడకం కోసం ఇంకా సమయం ఉందని, రైతులు ప్రస్తుతానికి అవసరమైన మేర మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు. యూరియా అందుతుందొ లేదో అని ఆందోళన పడి తదుపరి అవసరం కోసం కూడా ఇప్పుడే కొని పెట్టుకోవాల్సిన అవసరం లేదని, అలా చేస్తే ప్రస్తుతానికి అవసరమున్న రైతులు ఇబ్బందులు పడతారని, రైతులు సంయమనం పాటించాలని కోరారు.





# యూరియా కోసం రైతుల నిరీక్షణ

- కొల్చారం సహకార సంఘంలో పాలకమండలి సభ్యులు టోకెన్ల గోల్ మాల్
- నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు
- మండల వ్యవసాయ అధికారిని శ్వేత



ఆగస్ట్ కొల్చారం 31 (సిరి న్యూస్) కొల్చారం మండల పరిధిలోని రంగంపేట సహకార సంఘానికి 350 మండల పరిధిలోని కొల్చారం కు 350 యూరియా బస్తాలు ఆదివారం నాడు రైతులకు అందజేసిన కు సిద్ధమయ్యారు రంగంపేట కొల్చారం రైతు వేదికల వద్ద ఒక ఆధార్ కార్డు కు రెండు యూరియా సంచులు ఇచ్చేందుకు ఉదయం నుండే రైతులు పెద్ద ఎత్తున క్యూ లైన్ లో బారులు తీరారు రైతులకు అవసరమయ్యే యూరియా ఎక్కువ మొత్తంలో లేకపోవడంతో అధికారులకు రైతులకు వాయువ్యవాదం జరిగింది మండల కేంద్రమైన కొల్చారంలో 550 యూరియా బస్తాలు రాగా రైతు వేదిక నుండి కేవలం 150 టోకెన్లు మాత్రమే ఇచ్చిన పూర్తిస్థాయిలో 300 కూడా రైతులకు అందలేదు తెచ్చిన యూరియా బస్తాలు మాయమైపోవడంతో సహకార సంఘం పాలక మండలి సభ్యులు తాము అనుకున్న వారికి 300 బస్తాలు మాయం చేసినట్లు బట్టబయలైంది ఆగ్రహంతో ఉన్న రైతులు వ్యవసాయ శాఖ అధికారులను నిలదీశారు మండల వ్యవసాయ అధికారి శ్వేత పోలీస్ సిబ్బంది వచ్చి తప్పు చేసిన వారిపై పోలీస్ స్థానాలు ఫిర్యాదు చేస్తామని హామీ ఇచ్చారు వారు చీటింగ్ చేసినట్లు ఈ విషయంపై జిల్లా ఉన్నత అధికారులకు నివేదిక పంపినట్లు ఆమె అన్నారు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నడంతో రెండు మూడు రోజుల్లో మిగతా రైతులందరికీ యూరియా అందజేస్తామని తెలిపారు



# స్థానిక సమరానికి సై!

## సెప్టెంబర్ రెండో వారంలో నోటిఫికేషన్ ?

- ఈనెల 10లోగా ఓటర్ల తుది జాబితా సిద్ధం
- బీసీ రిజర్వేషన్లకు ప్రాధాన్యం
- మొదలైన రాజకీయ కసరత్తులు
- బీసీ నేతల్లో మొదలైన ఉత్కంఠ
- ఆశావహుల ఎదురుచూపులకు ఊరట
- ఉమ్మడి మెదక్ జిల్లాలో మొదలైన రాజకీయ సందడి

**తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. ఏడాదిన్న నుంచి స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారు. ఇక ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల ప్రకారం ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు వేగవంతం చేసింది. నోటిఫికేషన్ వచ్చే సెప్టెంబర్ రెండో వారంలో విడుదలయ్యే అవకాశం ఉందని సమాచారం. ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించడం ప్రభుత్వ ప్రణాళికలో ఉంది. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల కోసం ఎన్నికలు, అనంతరం పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు బీసీ రిజర్వేషన్లపై ఆధారపడి కొత్త రాజకీయ సమీకరణాలకు వేదిక కానున్నాయి. గ్రామాల నుంచి జిల్లా వరకు బీసీల ఆశలు రిజర్వేషన్లపై బలంగా నిలబడడంతో, రాబోయే ఎన్నికలలో వారి పాత్ర ఎంత కీలకం అవుతుందో అన్నది స్పష్టమవనుంది. ఎన్నికల నోటిఫికేషన్‌తో పాటు గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల రిజర్వేషన్ జాబితా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నట్లు ప్రభుత్వం సంకేతాలు ఇవ్వడంతో, గ్రామాల్లో బీసీ వర్గాల మధ్య ఉత్కంఠ మరింత పెరిగింది.**

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

### బీసీ రిజర్వేషన్లకు ప్రాధాన్యం

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ రిజర్వేషన్లతో సంబంధించిన రెండు కీలక బిల్లులను అసెంబ్లీలో ఆమోదించాక, సోమ లేదా మంగళవారం నాటికి జీవో విడుదల చేయనున్నారు. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాత, రాష్ట్ర ఎన్నికల సంఘానికి బీసీ స్థానాల కేటాయింపుకు సుమారు వారం రోజుల సమయం అవసరం అని తెలియజేశారు.


### ఈనెల 10 నాటికి ఓటర్ల తుది జాబితా...

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను సెప్టెంబర్ 10 నాటికి ప్రకటించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముది ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేశారు. సెప్టెంబర్ 6న ముసాయిదా జాబితాను ప్రదర్శించి, 8వ తేదీన రాజకీయ పార్టీలతో సమావేశం ద్వారా అభ్యంతరాలను స్వీకరించి, అన్ని పరిశీలనల తర్వాత 10న తుది జాబితాను ప్రకటిస్తారు. ఎన్నికల రిజర్వేషన్లు, నిర్వహణలో ఎలాంటి న్యాయపరమైన సమస్యలు రాకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. అడ్వొకేట్ జనరల్‌తో చర్చించిన తర్వాత 2018 పంచాయతీ రాజ్ చట్ట సవరణలు చేయబడ్డాయి. ఎవరైనా కోర్టుకు వెళ్ళినా, తుది తీర్పు ప్రకారం ప్రవర్తిస్తామని అధికారులు స్పష్టం చేశారు. ఏడాదిన్నర కాలంగా పాలక మండళ్లు లేకపోవడంతో నిలిచిపోయిన 15వ ఆర్థిక సంఘం నిధులను తిరిగి పొందడంలో ఈ ఎన్నికలు కీలకంగా ఉంటాయి. స్థానిక సంస్థల పునరుద్ధరణ, అభివృద్ధి పనుల పూర్తి చేయడంలో ఎన్నికలు ప్రధాన పాత్ర పోషించనున్నాయి.

సిరి ఫోకస్

### బీసీ నేతల్లో ఉత్కంఠ.. మొదలైన సందడి

గ్రామాల్లో బీసీ నేతలు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన శ్రేణులు తమ ఊహాగానాలతో ముందుకు వెళ్తున్నారు. .కొంత మంది బీసీ నాయకులు తమ గ్రామం రిజర్వ్ అయితే తాను సర్పంచ్ తప్పక అవుతానని ధీమాగా ప్రచారం మొదలుపెట్టగా, మరికొంతమంది వ్యూహాత్మకంగా మద్దతుదారులను సమీకరించడంపై దృష్టి పెట్టారు. మహిళా సంఘాలు, యువజన సంఘాలు, కుల సంఘాలను ప్రభావితం చేస్తూ తమకు అనుకూల వాతావరణం సృష్టించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఏదిఏమైనా సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ జారీ కానున్నట్లు స్పష్టమైన సంకేతాలు అందుతుండడంతో ఆశావహుల్లో ఉత్కంఠ మొదలైంది. దీంతో గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి పెరగనుంది.



# రాహుల్ గాంధీ చిత్రపటం దహనం



**నర్సాపూర్ ఆగస్టు 31 (సిరి న్యూస్):** బీహార్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ తల్లి పైన రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు, అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడినందుకు నిరసనగా ఆదివారం నర్సాపూర్ పట్టణంలో జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చిత్రపటాన్ని దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చేష్ యాదవ్ రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్ గౌడ్ ,జిల్లా కార్యదర్శి బాలరాజు ,మాజీ కౌన్సిలర్లు గోడ రాజేందర్ ఎరుకల యాదగిరి రమేష్ యాదవ్ అసెంబ్లీ కన్వీనర్ రమణారావు ,జిల్లా ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు చంద్రయ్య నర్సాపూర్ మండల బిజెపి అధ్యక్షులు నీలి నాగేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘసాని రాజు రామ్ రెడ్డి నర్సాపూర్ మండల ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి నర్సాపూర్ పట్టణ ఉపాధ్యక్షులు మహేందర్ గౌడ్ నర్సాపూర్ పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు బబ్బురి కృష్ణ , మండల నాయకులు నాగేష్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ నర్సింలు రాజు బీజేవైఎం నాయకులు అర్వింద్ వాల్దాస్ శ్యామ్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ , శ్రీధర్ పూర్ణచంద్ర ,ప్రదీప్ మనోజ్ సిద్దార్థ , బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది..

# ఖబర్దార్ రాహుల్ గాంధీ

- వీరుని కన్నా మాతృమూర్తిని అవమానించడం సిగ్గుచేటు
- జిల్లా వ్యాప్తంగా రాహుల్ గాంధీ చిత్రపటాలు దగ్ధం
- బీజేపీ జిల్లా అధ్యక్షులు రాధ మల్లేష్ గౌడ్



**మెదక్, ఆగస్టు 31 (సిరి న్యూస్) :** బీహార్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ చిత్ర పటాన్ని దహనం చేశారు.బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధమల్లేష్ గౌడ్ మాట్లాడుతూ..ఈ దేశానికి వీరున్ని ఇచ్చిన మాతృముర్తిని ఇటీవల బీహార్ రాష్ట్రం దర్భంగా ఎన్నికల అధికార ప్రచార యాత్రలో చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమన్నారు. అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడినందుకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరసనగా మెదక్ జిల్లా వ్యాప్తంగా రాహుల్ గాంధీ చిత్రపటాలు దహనం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి మెదక్ జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు,బాదె బాలరాజు,జిల్లాఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్,మెదక్ జిల్లా సీనియర్ నాయకులు నల్లాల విజయ్ కుమార్,లోకేష్,మెదక్ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు సతీష్ కుమార్ ఓబీసీ మోర్చా నాయకులు భక్కవారి శివ, అల్లం మధు,అంకం శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు,బబ్లు, రాహుల్,దుర్గ, సాయి, సుంకోజు రాజు,ఇతర బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నాయకులు సహకరించాలి

- స్థానిక ఎన్నికలపై ఎంపీడీఓ సమీక్షా సమావేశం



**నార్సింగి, ఆగస్టు 31 (సిరి న్యూస్) :** జరగబోయే స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ నాయకులు సహకారం అందించాలని ఎంపీడీఓ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆనంద్ మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో గ్రామ పంచాయితీ, వార్డుల వారీగా ఓటర్ల జాబితా ఏర్పాటు చేశామని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియ జేయాలని అన్నారు. పోలింగ్ బూత్ ల జాబితా, పోలింగ్ కేంద్రాల పైనా అభ్యంతరాలు ఉంటే తెలుపాలని, జిల్లా పంచాయితీ అధికారులు వాటిని పరిష్కరిస్తారని తెలిపారు. సెప్టెంబర్ 2 న ఫోటోలతో కూడిన తుది జాబితా విడుదల చేస్తామని ఎంపీడీఓ ఆనంద్ తెలిపారు.

# గణనాథునికి 42 నైవేద్యాలు





**పెద్ద శంకరంపేట ఆగస్టు 31 (సిరి న్యూస్) :** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పెద్ద శంకరంపేటలో ఆదివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహిళలు గణనాథునికి 42 నైవేద్యాలను సమర్పించారు.ఐదో రోజు కావడంతో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో 42 రకాల నైవేద్యాలను గణనాథునికి సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. గణనాధునికి ప్రత్యేక పూజలు చేసి ఆ దేవదేవుని స్మరిస్తూ గణేశుని స్తోత్రాలు పారాయణం పాటించారు. ఈ కార్యక్రమంలో భక్తులు. మహిళా మణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# యూరియా కోసం రైతుల కొట్లాట

- బారులు తీరిన రైతులు

**చిన్న శంకరంపేట ఆగస్టు 31 (సిరి న్యూస్):** మండలంలోని జంగరాయి సహకార సంఘం వద్ద యూరియా వస్తుందందని తెలుసుకున్న రైతులు ఉదయం 6 గంటల నుండి లైన్ లో నిలబడగా 10 గంటలకు టోకెన్ లు ఇస్తామని తెలపడంతో రైతులు చెప్పులు వరుసలో పెట్టి నిలబడ్డారు. కానీ రైతులకు ఒకరికి రెండు బస్తాలు మాత్రమే ఇస్తానని తెలపడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీ కి కేవలం 450 బస్తాలు అక్కడ వరుసలో నిలబడిన దాదాపు 800 మంది రైతులలో సగం మందికి మాత్రమే రావడంతో మిగతా రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.గోదాంలో యూరియా కోసం రైతుల మధ్య కొట్లాటలు తోపులాటలు జరిగాయి. అసలు ఈ పంటకి మేము సకాలంలో యూరియా చల్లుతామా లేదా అనే సందేహంలో పండిపోయారు. వారినట్లు వేసి దాదాపు 2 నెలలు గడుస్తున్న కూడా ఇప్పటివరకు రైతులకు సరిపడా యూరియా అందించడంలో ప్రజా పాలనా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం అయిందని రైతులు మండిపడ్డారు.



# వినాయక మండపం వద్ద అన్నదానం

- **కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి**

**చిన్న శంకరంపేట ఆగష్టు 31 (సిరి న్యూస్):** పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సిద్ధివినాయక యూత్ సభ్యులు నిలిపిన వినాయక మండపంలో ఈ రోజు బి.ఆర్.ఎస్ యూత్ నాయకుడు ఎల్లోళ్ల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం అలాగే ప్రత్యేక బి.ఆర్.ఎస్ మెదక్ జిల్లా అధ్యక్షురాలు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పూజలో పాల్గొన్నారు. పట్టణంలోని బాలగణేష్ యూత్ అసోసియేషన్, శ్రీ గణ యూత్ అసోసియేషన్ సభ్యులు నిలిపిన వినాయకుల మండపాలకు విచ్చేసి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. యూత్ సభ్యులు వారిని శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆ గణనాదుడి కృపతో రాష్ట్రంలోని ప్రజలందరూ ఎల్లపుడు సుబిక్షంగా ఉండాలని ఆ భగవంతుడిని వేడుకున్నారు. మరియు మండపాలా నిర్వాహకులు అందరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతిఒక్కరు శాంతియుతంగా నిమర్జన వేడుకలు జరుపుకోవాలని కోరారు. రాష్ట్రంలో మన మెదక్, కామారెడ్డి జిల్లాలు అత్యధిక వర్షాల కారణంగా ప్రజలు పూర్తిగా ఆస్థి నష్టాలు జరిగాయి, కొందరి ప్రాణాలు కూడా కోల్పోయారు కాబట్టి ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, మాజీ సర్పంచ్ లు సుంకరి కుమార్ గౌడ్, పూలపల్లి యాదగిరి యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, మంచాల లక్ష్మణ్, యేమ వెంకటేశం, మండల ముఖ్య నాయకులు యేమ చంద్రం, పడాల శ్రీనివాస్, సుధాకర్ నాయక్, యేమా శ్రీనివాస్, వెంకటేశం, దుర్గపతి, లాలు నాయక్, ప్రసాద్, ఇమ్మడి నరేష్, పోతారాజు రాజు, బైండ్ల రాజ్ కుమార్, ఎల్లోళ్ల నవీన్, కర్రే సత్యం, మల్గ నారాయణ ఆలూరి రవి, దినాకర్, సురేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వినాయకునికి ప్రత్యేక పూజలు

- **అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అయిత పరంజ్యోతి**

**చేగుంట ఆగస్ట్ 31 (సిరి న్యూస్) :** చేగుంట పట్టణ కేంద్రంలో శ్రీ లింగేశ్వర యూత్,ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, చేగుంట ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి, హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులతో, గ్రామ ప్రజల, సుఖ సంతోషాలతో ఆయుఆరోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని, శ్రీ మహా గణపతినీ ప్రార్థించారు, అనంతరం అయిత పరం జ్యోతి, చేతుల మీదుగా అన్నదాన నైవేద్యాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో, అయిత పరం జ్యోతి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, మాజీ ఎంపీపీ, మాసుల శ్రీనివాస్ , తాజా మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద్రగు శ్రీకాంత్, దుబ్బాక కాన్స్టె న్సీ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంకన్న గారి సాయికుమార్ గౌడ్, నార్సింగ్ మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ , టిఆర్ఎస్ నాయకులు డిష్ రాజు, సోమ సురేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు,స్వర్గం సిద్ధిరాములు , శ్రీ లింగేశ్వర యూత్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.






## వినాయక మండపాల వద్ద అన్నదానం

**కొల్చారం 31 ఆగస్టు (సిరి న్యూస్):** కొల్చారం మండల పరిధిలోని రంగంపేట చిన్న ఘనాపూర్ మండల కేంద్రమైన కొల్చారంలో ఆయా వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు మండల కేంద్రమైన కొలిచారంలో చత్రపతి శివాజీ వినాయక యువ గణేష్ మండలి ఆధ్వర్యంలో వేరువేరుగా ఏర్పాటు చేసిన అన్నదాన వితరణ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు యువతలో ఆధ్యాత్మిక భావన నెలకొంది ఈ కార్యక్రమానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్ సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్ మహేశ్వర్ రెడ్డి అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సజావుగా సాగాలి..

- **రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలి**
- **స్థానిక ఎన్నికలపై ఎంపీడీఓ సమీక్షా సమావేశం**

**చేగుంట, ఆగస్టు 31 (సిరి న్యూస్) :** మండలం లో జరగబోయే స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ నాయకులు సహకారం అందించాలని ఎంపీడీఓ చిన్నరెడ్డి విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో, పంచాయితీవార్డుల, వారీగా, ఓటర్ల జాబితా ఏర్పాటు చేశామని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియ జేయాలని అన్నారు. మండలం లో ఉన్న , పోలింగ్ కేంద్రాల పైనా అభ్యంతరాలు ఉంటే తెలుపాలని, వాటిని జిల్లా అధికారులు పరిష్కరిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, బిఆర్ఎస్ అధ్యక్షులు నారాయణ రెడ్డి, బిజెపి అధ్యక్షులు, పాల్గొన్నారు.



## గంగమ్మకు హారతి పట్టిన గ్రామస్తులు

**చేగుంట ఆగస్టు 31 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని చందాయిపెట్ గ్రామంలోని దేవుని చెరువు నిండి అలుగు పారడంతో ఆనవాయితీ ప్రకారం, గ్రామం లో ఉన్న మల్క దేవుడి వద్ద పూజలు నిర్వహించి, అనంతరం అక్కడి నుండి దప్పు చప్పులతో, గుర్రంతో దేవుని చెరువులోని ఎదురుకెళ్ళారు, మత్తడి, తూము వద్ద గంగమ్మకు పూజలు నిర్వహించి హారతి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఓ వనిత మేలుకో!

- మహిళలలు, బాలికల భద్రతకై షీ టీమ్స్
- మౌనం వీడి – నిర్భయంగా ముందుకు రండి.. వేధింపుల నుండి బయటపడండి
- మెదక్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు



**మెదక్ ఆగష్టు 31 (సిరి న్యూస్) :** మహిళలు మౌనం వీడి నిర్భయంగా ముందుకు రావాలని మహిళల కోసమే షీ టీమ్స్ పని చేస్తున్నాయని జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు అన్నారు. ఆగస్టు నెలలో షీ టీమ్స్ చేపట్టిన చర్యల్లో భాగంగా మెదక్ డివిజన్‌లో ఈవ్‌ట ీజర్‌పై 02 ఎఫ్ఐఆర్ లు, 14 ఈ పీటీ కేసులు,తూప్రాన్ డివిజన్‌లో 04 ఈ పిటీ కేసులు నమోదు అయ్యాయని, మొత్తం జిల్లా వ్యాప్తంగా 02 ఎఫ్ఆర్ఐలు మరియు 18 కేసులు నమోదయ్యాయన్నారు.అ లాగే రెడ్ హ్యాండ్‌గా పట్టుబడిన73 మందికి కౌన్సెలింగ్ నిర్వహించామన్నారు.ప్రభుత్వ కళాశాలలు,పాఠశాలల్లో 47 అవగాహన సదస్సులు నిర్వహిచమన్నారు. ఆదివారం జిల్లాఎస్పీ కార్యాలయంలో మాట్లాడుతూ రోడ్లపై వేధింపులు, అ వ మాన క ర మైన మాటలు,వెంబడించడం వంటి ఘటనలు జరుగుతే వెంటనే 100 నెంబర్ కు లేదా షీ టీమ్స్ వాట్సాప్ నెంబర్ 8712657963కు సమాచారం అందించాలని సూచించారు. ఫోన్ చేసిన వారి పేరు,నెంబర్ గోప్యంగా ఉంచబడుతుందని, సివిల్ డ్రస్‌లో పోలీసులు కూడళ్ల వద్ద గస్తీ నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా 18 ఏళ్లు నిండకముందే వివాహం జరుగుతున్నట్లయితే 1098 నెంబర్ కు తెలియజేయాలన్నారు.మెదక్ జిల్లాలో ఏర్పాటు చేసిన యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ద్వారా అక్రమ రవాణా,ఆర్గనైజ్డ్ క్రైమ్‌లపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్ గారి ఆధ్వర్యంలో షీ టీమ్స్ పనిచేస్తాయని ఏఎస్ఐ వెంకటయ్య,హెడ్ కానిస్టేబుల్లు శ్రీనివాస్, శంకరయ్య,కానిస్టేబుళ్లు ప్రమీల, విజయ్, స్వరూప, గంగామణి, హెచ్ జి రవి, తమతమ డివిజన్ ల వారీగా విధులు నిర్వహిస్తారని తెలిపారు.

# ప్రైవేట్ టీచర్లకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇవ్వాలి

- ప్రభుత్వ టీచర్లతో సమానంగా ప్రైవేటు పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ప్రైవేటు టీచర్లు
- విద్యాశాఖ ఉన్నతాధికారులు ప్రైవేట్ టీచర్లను గుర్తించాలి

**మాసాయిపేట ఆగస్టు 31 (సిరి న్యూస్) :** ప్రైవేట్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ప్రైవేటు టీచర్లకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం ( టీపిటిఎఫ్ ) మెదక్ జిల్లా అధ్యక్షులు బాలసాయి హరిప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపునివ్వాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు బిఈడి టిటిసి టి పి టి హెచ్ పి టి పీజీ ఉన్నత విద్యార్హతలు కలిగి ఉండి టెట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఎన్నో సంవత్సరాలుగా ప్రైవేట్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు సరైన గుర్తింపు లేదని ప్రైవేట్ టీచర్లు ఆవేదన చెందుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులు ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తినే నమ్ముకొని విధులు నిర్వహిస్తున్నారు. విద్యాశాఖ నిర్వహించే పరీక్షలలో ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు రాణించడానికి ప్రైవేట్ పాఠశాలల టీచర్లు విశేషంగా కృషిచేస్తూ సేవలందిస్తున్నారు.

# యూరియా కోసం బారులు



**జిన్నారం, సిరి న్యూస్:** జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని ఫెర్టిలైజర్ షాపుల ముందు రైతులు యూరియా కోసం బారులు తీరారు. యూరియా సరఫరాపై కొనసాగుతున్న అనిస్థితి నేపథ్యంలో రైతులు కేంద్రాల ముందు బారులు తీరారు. సరిపడ యూరియా బస్తాలను తక్షణమే సరఫరా చేయాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. యూరియా సరఫరా లో ఆలస్యంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు

# కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం

- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్




**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 31 (సిరి న్యూస్) :** ఏఐటీయూసీ సంగారెడ్డి జిల్లా సమితి సమావేశం సదాశివపేట పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులుకామ్రేడ్ ఎంఏ రెహమాన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి మాజీ ఎంపీ కార్మిక ఉద్యమ దిక్సూచి అయినటువంటి సురవరం సుధాకర్ రెడ్డికి సంగారెడ్డి జిల్లా సమితి ఘనంగా నివాళులర్పించింది. ఈ సందర్భంగా ఐఐటీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ యూసుఫ్ మాట్లాడుతూ..సంగారెడ్డి జిల్లాలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహించాలని పరిశ్రమ కార్మికులు సంఘటిత సంఘటిత స్కీమ్ వర్కర్ల సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్మికులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నటు వంటి కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏఐటీయూసీగా మన సంఘం ఇంకా కార్యచరణ రూపొందించాలని అన్నారు. మున్సిపల్ కార్మికులకు క్యాటగిరిగా హాయిగా వేతనాలు చెల్లించాలని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు నీరుడి సాయిలు, కార్యదర్శి వెంకటరాజ్యం, ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి, కోశాధికారి ఆంజనేయులు,కార్యనిర్వాహక అధ్యక్షులు బోయిని ప్రసాద్, ఉపాధ్యక్షులు ఆనంద్, సలీం, ఆర్ లక్ష్మి, ఎం ఏ కాజా, ప్రవీణ్, శివ శంకర్, మల్లేశం, శంకరప్ప, మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ చైర్మన్ గణేషుడికి ప్రత్యేక పూజలు



**సదాశివపేట. ఆగస్టు 31. (సిరి న్యూస్)** సదాశివపేట మండలంలోని ముబారక్పూర్ (ఎ) గ్రామంలో పి ఎ సి ఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి శివాజీ యూత్ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆ భగవంతుని దయ వల్ల సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలు కూడా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కలిగి ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వాచ్మేన్ లేక ఇక్కట్లు..




**ఆందోల్ ఆగస్టు 31 (సిరి న్యూస్)** ఆందోల్ కస్తూర్బా గాంధీ హాస్టల్ లో గేటు దగ్గర వాచ్మెన్ లేడు. ఆదివారం వచ్చిందంటే విద్యార్థి తల్లిదండ్రులు వాళ్ళ దగ్గరికి చూడడానికి వస్తుంటారు. పిల్లలకు అన్ని సౌకర్యాలు ఉన్నాయని ఉద్దేశంతోనే హాస్టల్లో మేము వేశామని వాళ్ళ తల్లిదండ్రులు అంటున్నారు కానీ ఇక్కడ గేటు దగ్గర వాచ్మెన్ కనబడుట లేదు. ఎవరైనా బయటకెళ్ళి వచ్చి మా పిల్లలను తీసుకొని వెళ్ళితే ఎవరి బాధ్యత అని వాళ్ళ తల్లిదండ్రులు సిరి కథనానికి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కస్తూర్బా గాంధీ ప్రిన్సిపల్ వెంటనే గేటు దగ్గర వాచ్మెన్ పెట్టాలని తల్లిదండ్రులు అంటున్నారు. వాచ్మెన్ పెట్టనీ యెడల మా పిల్లలకు ఏమైనా జరిగిన ప్రిన్సిపాల్దే పూర్తి బాధ్యత వహించాలని వాళ్లు అన్నారు. సీజన్ వ్యాధుల పట్ల డెంగ్యూ ,మలేరియా, విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని విద్యార్థులకు తగు జాగ్రత్తలు ఉండేలా చూడాలని వాళ్ళ తల్లిదండ్రులు అన్నారు.

# ఎన్నికలకు సహకరించాలి

- రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాసాయిపేట ఎంపీడీవో విఘ్నేశ్వర్ సమావేశం



**మాసాయిపేట, ఆగస్టు 31 (సిరి న్యూస్)** : రాబోయే స్థానిక ఎన్నికల సందర్భంగా మాసాయిపేట మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపీడీవో విఘ్నేశ్వర్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సమావేశంలో మాట్లాడుతూ మండలంలో 13 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ముసాయిదా జాబితాను వార్డుల వారిగా ఓటర్ల జాబితా విడుదల చేశామని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామా పంచాయతీలలో వార్డుల వారిగా ఓటర్ల జాబితాలో ఏమైనా తప్పు, ఒప్పులు ఉన్నా , వాటిపై ఇంకా ఏ ఇతర అభ్యంతరాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నూతన మాసాయిపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రకారంగా ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మండలంలో ఉన్న పోలింగ్ కేంద్రాల పైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని, వాటిని జిల్లా అధికారులు పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉదండపురం నర్సింలు, మాసాయిపేట సర్పంచి చిట్టిమిల నాగరాజు, మాజీ ఉప సర్పంచి ఉదండపురం నాగరాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంతోష్, వివిధ పార్టీల నాయకులు నవీన్ యాదవ్, బాబా, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు

- సింగూర్ గ్రామంలో 5 నుంచి ప్రారంభం
- ఏర్పాట్లు పూర్తి చేస్తున్న పీఠాధిపతి



**కొల్చారం ఆగస్టు 31( సిరి న్యూస్)** పుల్కల్ మండల పరిధిలోని సింగూర్ గ్రామంలో ఈ నెల 5 వ తేదీ నుంచి 7 వరకు దాదా హాజత్ 80వ ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు దర్గా పీఠాధిపతి మహ్మద్ అబిద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ సహేబ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత 80వ సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉత్సవాలు కుల మతాలతకు అతీతంగా వేలాది మంది భక్తులు హాజరౌతారు. ఉత్సవంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దర్గాను రంగురంగుల దీపాలతో అందంగా అలంకరిస్తారు. ఎంతో పవిత్రత కల్గిన గంధం, చాదర్ ఇంటి నుండి తీసుకొని దర్గా లోకి తీసికెళ్లి కీలక ఘట్టాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. 06వ తేదిన వాలీబాల్ పోటీలు నిర్వహిస్తారు. సాయంత్రం నాతే మైఫీల్ సమ, అన్నదాన కార్యక్రమం ఉంటుదన్నారు. ముఖ్య అతిథులు అన్నసాగర్ పీఠాధిపతి హజ్రత్ సుఫీ షా మహ్మద్ ఖలీల్ హుస్సేన్ ఉర్ఫ్ జహీద్ హుస్సేన్ సత్తరుల్ ఖాద్రీ పాల్గొంటారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# కొల్చారంలో తాగునీటి ఎద్దడి



**కొల్చారం ఆగస్టు 31 ( సిరి న్యూస్)** మండల కేంద్రమైన కొల్చారంలో గత పది పదిహేను రోజుల నుండి తీవ్ర మంచినీటి ఎద్దడి నెలకొంది గ్రామంలో ఎక్కడికక్కడ సింగిల్ ఫేస్ మోటార్లు కాలిపోవడంతో. మరమ్మత్తులు చేసేందుకు గ్రామపంచాయతీ వద్ద నిధులు లేవని పంచాయతీ కార్యదర్శి అంజయ్య తెగేసి చెప్పేయడం మీరు చేయించుకోండి తర్వాత డబ్బులు వచ్చిన తర్వాత ఇస్తామని చెప్పడం చేసేదేమీ లేక కొందరు యువకులు సింగల్ ఫేస్ మోటర్ పంప్లను మరమ్మతు చేయించుకుని కొంతమేరకు తాగు నీటిని తాము త్రాగునీరు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు అధికారులు మాత్రం చూసి చూడనట్టు గ్రామపంచాయతీ వద్ద నిధులు లేవని చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉందని సింగల్ ఫేస్ మోటార్లు మీరు చేయించుకోండి బిల్లులు వచ్చిన తర్వాత ఇస్తామని చెప్పడం పట్ల పలువురు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు ఇటీవల కురిసిన భారీ వర్షంతో మిషన్ భగీరథ నీరు కలుషితం కావడం బురద నీరు వస్తున్నాదంతో త్రాగేందుకు కనీసం కడుక్కునేందుకు కూడా నీరు వాడడం లేదు అధికారులు మేల్కొని ప్రజలకు త్రాగునీటి ఎద్దడి నివారించాలని కోరుకుంటున్నారు



# సీపీఎస్ ను రద్దు చేయాలి

- ఎన్నికలో ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం సిపిఎస్ ను రద్దు చేస్తూ ఓపిఎస్ ను పునరుద్ధరించాలి
- జిల్లా నుండి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నాను విజయవంతం చేయండి
- మెదక్ జిల్లా పీఆర్టియూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాళ్ళ శ్రీనివాస్, సామ్యా నాయక్

**మెదక్, ఆగష్టు 31 (సిరిన్యూస్):** ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆశనిపాతముగా మారిన సిపిస్ ను రద్దు చేసి ఓపిఎస్ విధానమును వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు హైదరాబాద్ నగరంలోని ఇందిరాపార్క్ వద్ద పిఆర్టియు రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాధర్నాకు మెదక్ జిల్లా నుండి అధిక సంఖ్యలో ఉద్యోగ ఉపాధ్యాయులు తరలి రావాలని మెదక్ జిల్లా పిఆర్టియు అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తాళ్ళ శ్రీనివాస్, సామ్యా నాయక్ లు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల ప్రచారంలో భాగంగా వారి మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా సిపిఎస్ ను రద్దుచేసి ఓపీఎస్ ను పునరుద్ధరిస్తామని చెప్పారన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర విఘాతం కలిగిస్తున్న సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. సిపిఎస్ ను రద్దు చేసే వరకు పిఆర్టియు పోరాటం చేస్తుందని సిపిఎస్ ను రద్దు చేయాలనే ఏకైక అజెండాతో నేడు తలపెట్టిన మహా ధర్నాకు ఉపాధ్యాయులు నల్లటి చొక్కలు లేదా టీ షర్ట్స్ మహిళా ఉపాద్యాయులు నల్లటి సారీస్ దరించి మాహాధర్నాకు జిల్లా నుండి అధిక సంఖ్యలో హాజరై ప్రభుత్వనికి కనువిప్పు కలిగే విధంగా మహాధర్నా విజయవంతం చేయాలన్నారు. మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు సుంకరి కృష్ణ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి,జిల్లా బాధ్యులు సంగమేశ్వర్, నరేందర్ రెడ్డి,నందరామ్ రఘుబాబు,తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం సెలవు... విధుల్లో రెవెన్యూ ఉద్యోగులు

- ఆదివారం విధుల్లో నిమగ్నమైన రెవెన్యూ అధికారులు
- భూ భారతి దరఖాస్తులపై విధులు నిర్వహణ
- మాసాయిపేట తహశీల్దార్ జ్ఞానజ్యోతి

**మాసాయిపేట, ఆగస్టు 31 ( సిరి న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సమస్యలను పరిష్కరించుటకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి ఆదివారం సెలవు రోజున మాసాయిపేట తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జ్ఞానజ్యోతి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది విధులు నిర్వహించారు. ముమ్మరంగా రెవెన్యూ సదస్సుల ద్వారా తీసుకున్న దరఖాస్తుల పరిష్కారానికి సెలవు దినాల్లో కూడా రెవెన్యూ శాఖ, అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. రెవెన్యూ సదస్సులలో అధిక సంఖ్యలో దరఖాస్తులు రావడంతో, క్షేత్రస్థాయిలో రెవెన్యూ శాఖలో సిబ్బంది లేకపోవడంతో, భూభారతి సైట్ ద్వారా సమస్యల పరిష్కారం చేయాల్సివు కావడంతో అధిక సమయం పడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిరంతరం భూభారతి పనితీరుపై పర్యవేక్షిస్తున్నారని తహశీల్దార్ జ్ఞానజ్యోతి పేర్కొన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రాత్రి,పగలు, సెలవు దినాల్లో పని చేయాల్సి వస్తుందన్నారు. రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, సర్వేయర్ నర్సింలు, ఉద్యోగులు, విధుల్లో పాల్గొన్నారు.



# తులసి ఎలక్ట్రానిక్ షాప్ ప్రారంభం



**ఆందోల్ ఆగస్టు 31 (సిరిన్యూస్) :** ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో నూతనంగా ఎలక్ట్రానిక్స్ షాప్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఈ సందర్భంగా క్రాంతి కిరణ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సారా శ్రీధర్ నూతన షాపు ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానించినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఎలక్ట్రానిక్స్, హోమ్ నీడ్స్ వంటివి ఈ షాప్ లో అందుబాటులో ఉంటుందని కాంతి కిరణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం, పి .నారాయణ, మల్లికార్జున్ గుప్తా, లింగాగౌడ్, చాపల వెంకటేశం, ఏ .శంకరయ్య, తుపాకుల సునీల్ కుమార్, మాచర్ల విజయ్ కుమార్, హరి నారాయణ వర్మ, బీర్ల శంకర్, మహేష్ యాదవ్, ఊస నాగరాజు, మున్నూరు మల్లేశం, నాగరత్నం గౌడ్, ఖలీల్, ఇమ్రాన్ ఖాన్, జెన్న విజయ్, దుర్గేష్, జైన్, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపం వద్ద అన్నదానం

- గణనాథుడిని దర్శించుకున్న జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ దంపతులు



**జిన్నారం, సిరి న్యూస్ :** జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీ లో గణేష్ ఉత్సవ కమిటీ యువకులు ఏర్పాటు చేసిన గణనాథుడిని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ దంపతులు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదాన వితరణ చేశారు. అనంతరం ప్రభాకర్ దంపతులను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ మాట్లాడుతూ... గ్రామ గ్రామాన ఉత్సవ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రులను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరిలో భక్తి భావం, ఆధ్యాత్మిక చింతనకు గణేష్ నవ రాత్రులు నిదర్శనంగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.



# నీటి సమస్య పరిష్కారం

- హర్షం వ్యక్తం చేసిన ప్రజలు

**హత్నూర, ఆగస్టు 31,(సిరి న్యూస్)** హత్నూర మండలంలో గత నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బోడపట్ల పంప్ హౌస్ వద్ద కరెంటు సమస్య తలెత్తడంతో త్రాగునీరు గ్రామాలకు చేరలేదు. దీంతో ప్రజలు బోర్లు, బావులపై ఆధారపడాల్సి వచ్చింది. సమస్యపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందిన వెంటనే జెన్షన్ వాటర్ సప్లై విభాగం ఏఈ, డీఈలు సత్వర చర్యలు ప్రారంభించారు. గత రెండు రోజులుగా పంప్ హౌస్ వద్ద కష్టపడి సాంకేతిక సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. చివరకు ఆదివారం సాయంత్రం నుంచి త్రాగునీటి సరఫరా పునరుద్దరించగలిగారు. గ్రామాల్లోకి నీరు చేరడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. అధికారుల కృషితో సమస్య తీరింది. ఇకపై ఇలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి అని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# సంగారెడ్డి జిల్లాలో పోలీసు యాక్ట్ అమలు

- జిల్లా ఎస్.పి. పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 31 (సిరి న్యూస్):** శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు అనగా సెప్టెంబర్ 1వ తేది నుండి 30 వరకు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని కావున సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేనిది ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించాలని, అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా యస్.పి.పరితోష్ పంకజ్ తెలియజేశారు.

# పెద్ద మఠం వద్ద వినాయకునికి ప్రత్యేక పూజలు



**ఆందోల్ ఆగస్టు 31 (సిరి న్యూస్)** జోగిపేట లో చైతన్య యూత్ వారి వినాయక మండపంలో మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణ నాధుని వద్ద చైతన్య యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు వినాయకునికి ప్రత్యేక పూజలు జరిపారు. వారిని చైతన్య యూత్ సభ్యులు ఘనంగా ఆయనను సన్మానించారు. చాలామంది భక్తులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం విశ్రాంత ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం

- అధ్యక్షులుగా రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి గా రాములు



**పటాన్ చెరు, ఆగష్టు 31 (సిరి న్యూస్) ;** రామ చంద్ర పురం శాఖ విశ్రాంత ఉద్యోగులు ఉపాధ్యాయుల సంఘం నూతన అధ్యక్షులు గా రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రాములు లు ఎన్నికయ్యారు. వచ్చే మూడు సంవత్సరాల కోసం ఈ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఇంకా ఇతర పోస్ట్ ల్లో కోశాధికారి గా జీ బసవ రాజు, మధుసూదన్ శర్మ, పోచయ్య, ప్రవీణ, ప్రకాష్, వీరేశం, మనోహర్, బుచ్చిరెడ్డి లు ఇతర పోస్టుల్లో ఎన్నికయ్యారు.

# ప్రాథమిక పాఠశాలల్లో ఖాళీలు భర్తీ చేయాలి



- సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం..
- సర్దుబాటు ఉత్తర్వులను వెనక్కి తీసుకొని వెంటనే విద్యావాలంటరీలను నియమించాలి..

**హత్నూర, ఆగస్టు 31(సిరి న్యూస్)**(రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన ఉపాధ్యాయ ప్రమోషన్లలో సంగారెడ్డి జిల్లాలో 190 మంది ఎస్ జి టి ఉపాధ్యాయులు ఎస్ ఎ /.పి ఎస్ హెచ్ ఎం లుగా ప్రమోషన్ పొందడంతో ప్రాథమిక పాఠశాలల్లో ఖాళీలు ఏర్పడ్డాయని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చిన వర్క్ అడ్జస్ట్మెంట్ ఆదేశాలు పూర్తిగా ఎస్ జి టి లకు మాత్రమే వర్తించడం వల్ల ప్రాథమిక పాఠశాలలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత నెలలో అమలు చేసిన రేషనలైజేషన్, వర్క్ అడ్జస్ట్మెంట్ జీవోలు కారణంగా 50-60 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ఇద్దరు ఉపాధ్యాయులు, 90 లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ముగ్గురే ఉపాధ్యాయులు మిగిలిపోయారని వివరించారు. ఉన్నత పాఠశాలలో ప్రతి సబ్జెక్టుకి ఒక ఉపాధ్యాయుడు, ఒక పీఈటీ, ఒక ప్రధానోపాధ్యాయుడు ఉండగా, మా ప్రాథమిక పాఠశాలల్లో 40-50 మంది విద్యార్థులు ఉన్నా కనీసం ముగ్గురు ఉపాధ్యాయులు ఉండకూడదా? అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ప్రతి 50 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఒక పి ఎస్ హెచ్ ఎం తప్పనిసరిగా ఉండేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, ఇప్పటికే జారీ చేసిన సర్దుబాటు ఉత్తర్వులను వెనక్కి తీసుకొని, ప్రమోషన్ వల్ల ఖాళీ అయిన స్థానాల్లో తక్షణం విద్యావాలంటరీలను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఘనంగా క్రీడోత్సవం



**సదాశివపేట.ఆగస్టు 31 (సిరి న్యూస్):** ఆదివారం హాకీ క్రీడాకారుడు, భారత దేశానికి ఒలంపిక్స్ లో గోల్డ్ మెడల్స్ తెచ్చి, దేశ జాతీయ జెండాను రెపరెపలాడించి, హాకీ మాంత్రికుడిగా, దేశ సైన్యంలో మేజర్ గా పని చేసిన గొప్ప మహనీయుని జయంతిని పురస్కరించుకొని, అమెచ్యూర్ వుషు అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా ముజీబ్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ నుండి, గాంధీ చౌక్ మీదుగా, ఆర్.ఎం. హెచ్ స్కూల్ వెనకాల నుండి స్థానిక ఈద్గా వరకు ర్యాలీని నిర్వహించడం జరిగింది. తదనంతరం మైదానంలో క్రీడా పోటీలు నిర్వహించడమైనది, ఈ సందర్భంగా నిర్వాహకులు మన్సూర్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు కూడా ధ్యాన్ చంద్ లాగా ఎదగాలని, ఏదో ఒక క్రీడలో రాణించాలని, మనకు సదాశివపేట పట్టణంలో మంచి అనుభవకులైన క్రీడా కోచ్ లు ఉన్నారని వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ రిఫరీ , గ్రాండ్ మాస్టర్, ఎండి సాజిద్ , భవిత కళాశాల ప్రిన్సిపల్ బాలరాజ్ , షఫీ, రాఫె పటేల్, మాజీ కౌన్సిలర్ నసీరుద్దీన్, ఈద్గ కమిటీ సభ్యులు జలీల్ ,సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీరంగం రవి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ , సీనియర్ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు కలాల్ శ్రీనివాస్ గౌడ్ , రామకృష్ణారెడ్డి, భాస్కర్, మహేష్, ఆనంద్ ,శ్రీధర్ ,శివ ,పవన్ ,ప్రవీణ్, కాసిం, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

- రూ. 26 వేలకు పెంచుతూ అసెంబ్లీలో ప్రకటన చేయాలి




**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 31 (సిరి న్యూస్):** కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనం రూ. 26 వేలకు పెంచుతూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని, కార్మిక శాఖ జిల్లాలోని పరిశ్రమల తనిఖీలు చేసి చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయించాలని, హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని సిఐటియు కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు ఆందోళన చేస్తుంటే ప్రభుత్వానికి పట్టడం లేదని అన్నారు. గత 15 సంవత్సరాల క్రితం కనీస వేతనాలు పెంచారు.. కానీ ఈ కాలంలో 200 శాతం పైగా ధరలు పెరిగినాయని అన్నారు. సాలిచాలని జీతాలతో కార్మికులు కుటుంబాలు గడిచే పరిస్థితి లేదని అన్నారు కాంటాక్ట్ కార్మికుల కనీస వేతనం 26ల కు పెంచుతూ ఈ అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు సిఐటియు నాయకులు రామకృష్ణ, రాజు, విష్ణు, వెంకటేష్, చంద్రయ్య, శ్రీనివాస్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు..



కోహిర్ మండల పరిధిలోని గురుజువాడ గ్రామంలో బాలల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నాయకుడికి ఐదు రోజులపాటు పూజలు నిర్వహించి ఆదివారం వినాయకుని నిమజ్జనం నిర్వహించారు.. -(సిరి న్యూస్, కోహిర్ )

# వినాయకునికి ప్రత్యేక పూజలు



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 31 (సిరి న్యూస్):** సంగారెడ్డి 30వార్డు అయ్యప్ప కాలనీలో కృష్ణ చైతన్య యూత్ వారి వినాయక మండపంలో గొల్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో చింత సాయినాథ్ టౌన్ సీఐ రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంగారెడ్డి పట్టణం 30వార్డులో కృష్ణ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద బిఆర్ఎస్ నాయకులు గొల్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్, టౌన్ సీఐ రమేష్ పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించిన గొల్ల ఆంజనేయులు. కాలనీ పెద్దలు అనంతయ్య, అరుణ్ చారీ, అఖిల్, తూరుపు ఆంజ నేయు లు, కృష్ణ, రాజు, నవీన్, మహేందర్, కృష్ణ చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యు లు సాయి కిరణ్, వంశీ, కోట కార్తీక్, విజయ్, వైద్యనాథ్, శ్రీపాద్, జాషన్, బా లాజీ, స్థానిక 30 వార్డు కాలనీ వా సులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల ఆహ్వానం

- సెప్టెంబర్ 1 నుండి 8 వరకు పూర్వ ప్రాథమిక బోధకులు, ఆయా పోస్టులకు దరఖాస్తులకు అవకాశం
- మండల ఎంపిక కమిటీల ద్వారా అభ్యర్థుల ఎంపిక

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 31 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో ని ఎంపిక చేసిన 59 ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక బోధకులు, ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. పూర్వ ప్రాథమిక బోధకులకు ఇంటర్మీడియట్ లేదా దానికి సమానమైన ఎర్లీ చైల్డ్ ఫుడ్ ఎడ్యుకేషన్ లేదా ప్రైమరీ టీచింగ్ అర్హత ఉండాలన్నారు. ఆయా పోస్టుల నియామకానికి ఏడవ తరగతి చదివి ఉండాలన్నారు. పూర్వ ప్రాథమిక బోధనలో అనుభవం ఉన్నవారికి, వితంతువు లకు ఈ పోస్టుల నియామకంలో ప్రాధా న్యత ఇవ్వనందుకు తెలిపారు. ఈ పోస్టుల నియామకానికి గరిష్ట వయస్సు 44 సంవత్సరాల అని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వారికి నిబంధనల మేరకు సడలింపు అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసే అభ్యర్థులు అదే గ్రామానికి చెందిన చెందినవారై ఉండాలన్నారు. మండల ఎంపి క కమిటీల ద్వారా వచ్చిన దరఖాస్తులను 9వ తేదీ సెప్టెంబర్ నుండి పదవ తేదీ సెప్టెంబర్ వరకు పరిశీలించి 11వ తేదీన మండల ఎంపిక కమిటీ ద్వారా ఎంపికైన అభ్యర్థుల జాబితాను జిల్లా విద్యాధికారికి పంపించాలని సూచించారు. బోధకులకు ఎనిమిది వేల రూపాయల గౌరవ వేతనం, ఆయా పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు 6 వేల రూపాయల గౌరవ వేత నం ఇవ్వనున్నట్లు తెలిపారు. పోస్టులు తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఈ పోస్టుకుల కు ఎంపికైన అభ్యర్థులకు సంవత్సరానికి 10 నెలల పాటు మాత్రమే వేతనాలు చెల్లించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు నిర్ణిత వ్యవధిలోగా ఆయా మండలాల విద్యాధికారుల కార్యాలయాలలో దరఖాస్తుల సమర్పించాలన్నారు.